# ఎవరి కోసం బ్రతకాలి



నేను అతని వెంట నడిచాను... జర్న
మ్ కోర్సు చేసిన తరువాత ఒక
పత్రిక కార్యాలయంలో పనిచేసే అవ
లభించింది నాకు. ఆ దినపత్రిక యజమ
మిత్రుడైన ఒకాయన ద్వారా అందులో ప్ర
సంపాదించగలిగాను. నేను చేరడానికి
రోజున ఆ దినపత్రిక సంపాదకుడు
ఎడిటర్ చంద్రశేఖర్‌ని తన గదికి పి
చి, నాకు పత్రిక కార్యాలయాన్నీ, వివిధ
రణ విభాగాల్నీ చూపించమని చెప్పా

జ న ం కి ం ్న ్స్ ం చు

దూరం నుంచి ఆడవాళ్లూ, మగ
ఆ పత్రికలో పని చేస్తున్నవాళ్లు
వింతగా చూస్తున్నారు! చంద్రశేఖర్ ప్ర
గా కూడా తీసికెళ్లి చూపిస్తున్నాడంటే
ముఖ్యమైన మనిషి అయి ఉండాలన్న గౌ
రవభావంతో చూశారు కొందరు నా

నన్ను ఎడిటోరియల్ వింగ్‌లోకి కు
వెడతానని అతను అంటూండగా, ఎవ
ఇంచుమించు నా వయస్సులోనే ఉం ను
రుగా వచ్చి 'ఏమిటి శేఖర్‌గారూ. ఇ కటి
నుంచి మీకోసం వెయిట్ చేస్తున్నాను, టీ చల్లా
రిపోతోంది' అంది. ఇంట్లో నేను మా ఆయన
మీద విసుక్కున్నంత చనువుగా విసుక్కుంది
ఆ అమ్మాయి. మనసులోనే నవ్వుకున్నాను.
చంద్రశేఖర్ నన్ను ఆ అమ్మాయికి పరిచయం
చేశారు. 'గోల్డ్‌మెడలిస్ట్'నని కూడా చెప్పాడు. ఆ
అమ్మాయి పేరు రాగిణి. నన్ను కూడా తమతో
కలిసి టీ తీసుకోవడానికి పిలిచింది. చంద్ర
శేఖర్ రాగిణిని అనుసరించడంతో, నేనూ
అతన్ని అనుసరించక తప్పలేదు.



ముగ్గురం టీ తీసుకుంటున్నంత సేపూ వాళ్లిద్దరూ తమ వర్క్ గురించి చర్చించుకుంటూనే ఉన్నారు. వాళ్ల హావభావాలు గమనిస్తూ కూర్చున్నాను నేను. మధ్యమధ్య అతను రాగిణిని గేలి చేస్తున్నాడు. తను ఉడుక్కోకుండా ఝుమాయించి వాదిస్తోంది అతన్ని రెచ్చగొడుతూ.

టీ తీసుకోవడం కాగానే కుర్చీలోంచి లేచి, 'తక్కిన సెక్షన్స్ కూడా ఈవిడకి చూపించి తీసుకొస్తాను' అని చెప్పి బయలుదేరాడు. నేను అతని వెంట నడిచాను.

దారిలో, నేను ఎక్కడ ఉంటున్నాననీ, నా భర్త ఏం పని చేస్తున్నారనీ అడిగాడు. చెప్పాను. 'పిల్లలున్నారా?' అని అడిగాడు. లేరని బదులు ఊపాను. 'మీరు నా జట్టేనన్నమాట!' అన్నాడు చిరునవ్వుతో. నేనూ చిరునవ్వు నవ్వాను.

ఉద్యోగ నిర్వహణలో ఏ సమస్య వచ్చినా చంద్రశేఖర్ నాకు సహాయపడేవారు. రాగిణి కూడా సలహాలిస్తుండేది అవసరమైనప్పుడల్లా. రాగిణీ, చంద్రశేఖర్ ఇద్దరూ నియమంగా ఒకచోట కూర్చుని టీ, లంచ్ తీసుకునేవారు. ఎవరైనా వాళ్లతో కలిస్తే కలిసేవారు, లేకపోతే లేదు.

ఉషారాణి అనే అమ్మాయితో క్రమంగా స్నేహంచేసి, తనతోనే కలిసి భోంచేస్తుండేదాన్ని. టీ తీసుకోవడం నాకంత అలవాటు లేదు. పొద్దుటి నుంచి సాయంకాలం దాకా శ్రద్ధగా పనిచేస్తూ కూర్చునేదాన్ని.

సంపాదకుడు గోపీకృష్ణ నా పనిపాటల్ని కొంత స్వయంగా గమనించి, చంద్రశేఖర్ దగ్గ

ర నుంచి 'రిపోర్ట్' తీసుకుంటూండేవాడు. కాలం అయాక, చంద్రశేఖర్‌తో కలిసి యన్నారు నన్ను. ఎంతో సంతోషించాను. అటువంటి తెలివైన వాడి కింద, మర్యాద దగ్గర పనిచెయ్యడం నా అదృష్టం అనుకున్నాను.

చంద్రశేఖర్‌కి, గోపీకృష్ణతో ఈ పడటం లేదని గ్రహించాను. నేను చేరిన కొత్తలో అటువంటి పరిస్థితిలేదు. ఇప్పుడు కృష్ణ చాలా సుభావంగా ఉంటున్నాడత. ఈ మధ్య ఇంకా చాలా పరిణామాలు గాయి. రాగిణికి వివాహం అయింది. అంతన ప్రవర్తనలో నాకేమీ భేదం కనిపించలేదు. ఇదివరకు లాగే చంద్రశేఖర్‌తో స్నేహం ఉంటోంది. డ్యూటీ ఒకే సమయంలో యితే, ఇద్దరూ కలిసి వెళ్లేవారు బయకాని, ఒక తడా- రాగిణి సెక్షన్ మార వల్ల తను వేరే గదిలో కూర్చుంటోంది ఏ కారణమూ వివరించకుండానే, ఆదివ అనుబంధం చూసే సెక్షన్‌కి మార్చాడుట కృష్ణ ఆ రహస్యం ఉషారాణి నాతో చెప్పి ఈ మధ్య రానురాను చంద్రశేఖర్ పలుకు పెరుగుతోందిట. నగరంలోని మేధావులంద అప్పుడవుతున్నాడుట. పత్రికా సంపాద నంటూ గిరగీసుకుని కూర్చునే గోపీకృష్ణ రికన్న, ఎల్లవేళలా చిరునవ్వుతో పలకరి చంద్రశేఖర్ దగ్గరికే చనువుగా వెడతా స్టాఫ్ మెంబర్స్ అందరూ.

అందరికీ అతను తల్లో నాలుకలా తూంటే, అంతకంతకు చంద్రశేఖర్ పెరుగుతున్న ఈర్ష్యని ఎలా చూపించు వాలో తెలియక, రాగిణితో స్నేహాన్ని వంకగా పెట్టుకుని అతన్ని న్యూనత పరచాడుట.

ఇద్దరూ ఎదిగినవాళ్లు, ఎవరి బాధ్యతలు వాళ్లకి తెలిసిన వాళ్లు. అంచేత, చిన్న పిల్లల్ని అదుపులో పెట్టినట్లు వాళ్లని అదుపులో పెట్టడానికి ప్రయత్నించినందుకు వాళ్లిద్దరికీ గోపీకృష్ణమీద పట్టలేనంత కోపం వచ్చిందట. సెక్షన్ మార్పుని ఎదిరించలేరు కాబట్టి ఆ విషయంలో మాత్రం ఊరుకుని, తమ స్నేహాన్ని కొనసాగిస్తున్నదని వ్యాఖ్యానించింది ఉషారాణి. ఉషారాణి గోపీకృష్ణకి. రిసెర్చ్ అసిస్టెంట్.

ఇదంతా విన్నాక చంద్రశేఖర్ సంసార జీవితం గురించి తెలుసుకోవాలనే కుతూహలం కలిగింది నాలో. అడిగినప్పుడల్లా తనకి తెలిసిన వివరాలు కొన్ని ఉషారాణి నాతో చెబుతూండేది. ఉషారాణికి శోభ చెప్పిందిట. శోభ మా పత్రికా విలేఖరి. చంద్రశేఖర్ వాళ్లూ ఉంటున్న ఇంట్లోనే మరో వాటాలో ఉంటోందిట తల్లితండ్రులతో కలిసి.

చంద్రశేఖర్ భార్యకి తనకి పిల్లలు పుట్టరని ఖచ్చితంగా తెలిసినప్పటి నుంచి హిస్టీరియా మొదలైందిట. ఆవిడ చదువుకున్నది కాదు. చంద్రశేఖర్ విద్యాధికుడు, మేధావి. వాళ్లిద్దరి మధ్యా శారీరక బంధమేగాని, మానసికంగా ఎటువంటి అనుబంధం ఏర్పడలేదుట. భార్యని కేవలం వంటమనిషిగా, తనకి ఉద్రేకం కలిగినప్పుడు తృప్తి పరిచే యంత్రం లాగే చూసేవాడుట- ఇంత చదువుకున్నవాడూ! ఎప్పుడూ పెళ్లాన్ని ఎక్కడికీ తీసుకువెళ్లేవాడు కాదుట. రోజులో చాలా భాగం ఆఫీసులో గడిపేవాడు. సెలవు రోజుల్లో కూడా ఇంటి పట్టున ఉండేవాడు కాదు. స్నేహితులతో కలిసి తాగుతూ, అంతర్జాతీయ వ్యవహారాలూ, జాతీయ రాజకీయాలూ, సాహిత్య ప్రక్రియలూ చర్చిస్తూ రాత్రిళ్లు ఆలస్యంగా ఇంటికి వెళ్లేవాడుట. తరుచు ఆవిడ అరుపులు పక్కింట్లోకి వినిపిస్తూండేవిట. వన్‌వే ట్రాఫిక్ లాగ ఆవిడ గొంతే వినిపిస్తూండేదిట.

ఇదంతా చంద్రశేఖర్ పక్కింట్లో ఉంటున్న శోభ ఉషారాణికి చెబితే, ఉషారాణి నాకు చెప్పింది.

చంద్రశేఖర్ భార్య ఇంట్లోంచి కాలు కదపకపోయినా, భర్త ఆఫీసు కబుర్లూఅవీ ఆమెకి చేరుతూనే ఉండేవి. భర్తకి ఎవరెవరితో స్నేహమో, అన్నీ తెలుసుట. తరుచు వాళ్ల కలహాల్లో అతని స్నేహితుల పేర్లు దొర్లడం శోభ చాలాసార్లు విందిట. వాళ్ళ ఇంట్లో కబుర్లన్నీ ఆఫీసులో చెప్పినట్లు గానే, ఆఫీసు వ్యవహారాలన్నీ కన్నవీ, విన్నవీ మోసుకుపోయి శోభ చంద్రశేఖర్ భార్యకి వినిపించే ఉంటుంది.

శోభ ద్వారానే తెలిసిందిట ఆవిడకి- రాగిణికి ఆడపిల్ల పుట్టిన విషయం. దాంతో ఆవిడ హిస్టీరియా మరింత ఎక్కువైందిట.

ఓ రోజు పొద్దున్నే పదకొండు, ఆ ప్రాంతంలో చంద్రశేఖర్‌కి ఫోనొచ్చింది. ఫోన్‌లో విన్న కబురు అతణ్ణి విభ్రాంతుణ్ణి చేసింది. 'మా ఆవిడ ప్రమాదస్థితిలో ఉందని కబురొచ్చింది' అన్నాడు వినీవినిపించని స్వరంతో. అతని ముఖంలో నెత్తురు చుక్క లేదు. ఈ పరిస్థితిలో అతన్ని ఒకణ్ణే పంపడం భావ్యంకాదని, ఇద్దరు కొలీగ్స్ అతని కూడా వెళ్లారు. మరో అరగంటకి మరో కబురొచ్చింది మాకు- అంతా అయిపోయిందని. సీనియర్ స్టాఫ్ మెంబర్స్ అందరం కలిసి- గోపీకృష్ణతో సహా- చంద్రశేఖర్ ఇంటికెళ్లాం. ఏం జరిగిందో, ఎలా పోయిందో ఎవరికీ తెలియదు. ఎవరి ఊహల్లో వాళ్లున్నారు.

అక్కడ వరండాలో కనపడ్డ దృశ్యాన్ని చూశాక, ఏమిటో అర్థం కాలేదు క్షణంసేపు. అది చలికాలం. అంచేత చలిమంట కాచుకోవటానికి కట్టెలు కాల్చారా అని అనుమానం మెదిలి, అంతలోనే అసలు జరిగిన ఘోరం అర్థమయింది.



భార్యని ఎంత నిర్లక్ష్యం చేసిన వాడికైనా ఇటువంటి ఘోరశిక్ష విధించటం న్యాయం కాదనిపించింది. అతను కన్నీరు కూడా రానంత అఘాతానికి గురికావడం చూసి అతనిమీద అందరికీ జాలేసింది. పక్కింటి వాళ్లొచ్చి జరగాల్సిన కర్మకాండ పూర్తిచేయించారు.

రెండు మూడు రోజులకోసారి ఆఫీసు వాళ్లెవరో ఒకరు వెళ్లి చంద్రశేఖర్ దగ్గర కూర్చుని వస్తూండేవారు. ఎవరింటికి రమ్మన్నా రాలేదుట. ఒక్కడూ సిగరెట్లతో సీసాలతో కూర్చునేవాడుట. ఒకసారి వీళ్లు వెళ్లేసరికి భార్యచీరలు, మొదలైన వాటిని తిరగ్గా కూర్చుని తగలబెడుతున్నారట. వీళ్లు విభ్రాంతపోయి, ఎందుకలా చేస్తున్నారని అడిగితే, 'తను లేనప్పుడు నాకివి మాత్రం ఎందుకు?' అన్నాడుట. ఎవరికైనా పంచిపెట్టొచ్చును కదా అంటే, 'తను వెళ్లిన మార్గాన్నే వీటిని పంపిస్తున్నాను, మరో మార్గం లేదు' అన్నాడుట. మరోసారి వెళ్లేసరికి, వంటింటి సామానంతా ఒక్కొక్కటే పొయ్యిమీద పెట్టి కాలుస్తున్నాడట. ఒంటరితనంతో పిచ్చెత్తిపోతున్నాడని గ్రహించి, ఎలాగైనా అతన్ని ఒప్పించి, తన ఇంటికి తీసుకుపోవాలని, అతని ఆత్మీయ స్నేహితుడొకడు వెళ్లేసరికి ఇల్లు తాళం పెట్టి ఉందిట. ఎక్కడికి వెళ్లాడో ఇంటివాళ్లకి కూడా తెలియదుట.

ఆఫీసులో అతని గురించి ఏం చెయ్యాలో ఎవరికీ పాలుపోలేదు. ఒక లీవ్ అప్లికేషన్ లేదు ఒక కబురు లేదు. ఎప్పుడొస్తాడో తెలియదు. అతని మీద ఉన్న జాలంతా చిరాకు, కోపంగా మారి, గోపీకృష్ణ 'అతనెప్పుడూ ఇంతే, ఎవరన్నా లెక్కలేదు' అన్నాడు. చంద్రశేఖర్ సెక్షన్ పనంతా నేనే సూపర్వైజ్ చేస్తున్నాను.

ఓ రోజున ఉన్నట్టుండి ఊడిపడ్డాడు చంద్రశేఖర్. కుర్చీలో కూర్చుని దీక్షగా చూస్తున్నదాన్ని, ఎందుకో తలెత్తేసరికి ఎదురుగా అతను! క్షణం సేపు గుండె లయ తప్పింది. దెయ్యాన్ని చూసినట్లుగా నాకు నోట మాట రాలేదు. చివరికి అతనే పలకరించాడు 'బావున్నారా?' అని.

నేను లేచి నిలబడి 'కూర్చోండి, మీరు బావున్నారా?' అన్నాను వెంటనే. అతను కూర్చోలేదు.

'సెక్షన్ బాధ్యత అంతా మీపైన పడినట్టుంది. ఏమైనా ప్రోబ్లమ్స్ ఉన్నాయా?' అన్నాడు మామూలుగా మాట్లాడుతున్నట్లు.

అబ్బే, ప్రోబ్లమ్స్ ఏమీలేవు అన్నాను చిరునవ్వు తెచ్చిపెట్టుకుని.

సరే, వస్తాను అనేసి, మారు మాట్లాడటానికి అవకాశం లేకుండా అక్కణ్ణించి వెళ్లిపోయాడు.

మధ్యాహ్నం భోంచేస్తున్నప్పుడు రాగిణిని అడిగాను 'చంద్రశేఖర్ని కలుసుకున్నావా?' అని.

'ఆ, నేను గోపీకృష్ణతో మాట్లాడుతుంటే వచ్చారక్కడికి.. నీ గురించి చాలా గొప్పగా పొగిడారు గోపీకృష్ణ' అంది.

ఆ పొగడ్త అసందర్భం అనిపించింది నాకు. మరణశయ్య పక్కన ఉన్న మనిషిని 'నువ్వు కట్టుకున్న చీర చాలా బావుంది' అని











పొగిడినట్లుగా ఉంది.
'చంద్రశేఖర్ నీతో ఏమీ మాట్లాడలే ?'
అన్నాను ధైర్యం చేసి. చెప్పింది- అతనే ర
వాత రాగిణి సీటు దగ్గరకి వెళ్లాడుట. ఆ కి
పుట్టిన పిల్ల ఎలా ఉందనీ, ఎవరిపోలిక ని,
పేరేం పెట్టారనీ, ఎంత బరువుందనీ- ఇ గే
ఎన్నో కుతూహలంగా అడిగాడుట.
'అతను మళ్లీ ఆఫీసుకి ఎప్పుడొస్తే ు?'
అన్నాను
'ఏమో, నేనడగలేదు. 'డ్యూటీ'లో డా
నికే వచ్చారనుకున్నాను. వెళ్లేటప్పుడు తో
చెప్పను కూడా లేదు' అంది.
'ఇన్నాళ్లూ ఎక్కడికెళ్లారో, ఏం రో
అడగలేదా?' అన్నాను.
'లేదుగానీ, అక్కడే ఉంటున్నారా అని
అడిగాను... 'ఇంటివాళ్లు ఇల్లు ఖాళీచెయ ఘం
టున్నారు. ఇంకోటి వెతకాలి' అన్నారు. నిం
కేమీ అడగలేదు' అంది రాగిణి.
మర్నాడు మధ్యాహ్నం లంచ్ తి 'బో
తున్న సమయంలో ఫోటోగ్రాఫర్ చ వర్తి

ఫోన్‌లో చెప్పిన కబురు విని మా ను
మేమే నమ్మలేకపోయాం.
అందరం తక్షణం చంద్రశేఖ కి
వెళ్లాం. ముందుగదిలో అతని శవం వ
అస్తవ్యస్తంగా పడి ఉంది. తల చి కం
కారి గడ్డకట్టుకు పోయింది.
చక్రవర్తి ముఖంలో దుఃఖం ట్టు
కుని ఉంది. మాలో కొందరం అ ము
పించి, చంద్రశేఖర్ మరణం గురిం డు.
తెలిసిందనీ, మరణం ఎలా సంభ వని
అడిగాం. అతను గద్గద స్వరంతో చె సు-
'నిన్నరాత్రి చాలాసేపటి వర నే
గడిపాడు. నేను 'కవర్' చేస్తున్న ఫో న్స్
గురించి చర్చించుకున్నాం కూడా. ను
కున్నాం. తీసుకోవడం ప్రారంభిస్తు పై
కెత్తి 'మహాభినిష్క్రమణానికి' అ ా
గ్లాసుకి క్లిక్‌మనిపించాడు. 'వాట్ న్స్'
అని కొట్టి పారేశాను అతని మా వు
నేయ్, ఎందుకోసం, ఎవరికోసం ది?'
అన్నాడు. 'పరోపకారార్థమిదం శ అని

ప్రతివాడూ అనుకుంటే ప్రపంచం ఇలా ఉండే
ది కాదు!' అన్నాను. 'చాలు ఇంతవరకు అను
భవించింది చాలు' అన్నాడు. రాత్రికి మా
ఇంట్లో పడుకోమన్నాను. ఒప్పుకోలేదు. వెళ్లిపో
యాడు. అదే ఆఖరి చూపు అవుతుందనుకో
లేదు...' అన్నాడు చక్రవర్తి కన్నీళ్ళు పెట్టు
కుని.
రాగిణి ఏమనుకుందో నాకు తెలియదుగా
ని, నాకు మాత్రం ఏదో సరిదిద్దుకోలేని తప్పు
చేసిన భావన కలిగింది. అతను ఆ క్రితం
రోజు 'ఏమైనా ప్రాబ్లమ్స్ ఉన్నాయా?' అని
అడిగినప్పుడు, 'అవునండీ, ఒకద్దాన్ని యాతన
పడుతున్నాను. మీరు ఎప్పుడొస్తారు అని ఎదురు
చూస్తున్నాను' అని అంటే, అతను నా కోసం
నా సమస్యల్ని పరిష్కరించడం కోసమయినా
బ్రతికే ఉండేవాడేమో? అతని అవసరం నాకూ
లేదన్న విరక్తిభావం అతనికి కలిగేది కాదేమో?
గుండెల్లో ఏదో చెప్పలేని మంట మొదలైంది.

●










